గోల్కొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రూ. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
నెలకు	2-50
ఆలస్యపు చందా	10 పైసలు

మూడు నెలల లక్షణం చందా నెలకోటారు.

గోల్కొండ పత్రిక

Estd. 1926 101967 సంపాదకులు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd. No. R. 92

ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీకి బ్రహ్మానంద రెడ్డి ఎన్నిక

సాధిగానే జరుగుతుందని శ్రీ నిజలింగప్ప విశ్వాసం

న్యూఢిల్లీ, జులై 31

ఆగస్టు 18 న ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీకి జరిగే ఎన్నిక సాధిగానే జరగవచ్చని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఇవ్వాళ్ల ఏ. ఐ. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన సందేశము చూసారు.

కాంగ్రెసులోని వివిధ వర్గాలు కష్టంలో వ్యవహరిస్తే రాష్ట్ర అవసరమే ఉంటుందని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కార్తీక శుద్ధ 9 శుక్రవారం 195 హైదరాబాదు సోమవారం 1-8-1966 4 పేజీలు 7 పైసలు

హైద్రాబాద్ నగరపు మురుగు నీటి పారుదల స్కీములు

సభ్యుల నెన్నుకొనుటలో ఓటర్ల శ్రద్ధ

ప్రజాస్వామిక విజయానికి అవసరమని లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ సూచన

న్యూఢిల్లీ, జులై 31

భారతదేశంలో ప్రజాస్వామికం ఎలా ఉన్నదీ వివరిస్తూ పన్నే విప్లవం కూడా రావచ్చని, లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ అన్నారు.

ఈరుధ్య పార్లమెంటు సమావేశములో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని వీరిలా మాటలు తెప్పినట్లు కాని స్తున్నారు.

దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు తలయెత్తుతున్నాయని, కనుక ప్రజాస్వామికం చక్కగా పని చేసే మార్గాలు వెతకాలని శ్రీ హుకుంసింగ్ అన్నారు.

అఖిలభారత ఓటర్ల కాన్ఫరెన్సులు ఏర్పాటు చేస్తున్న ప్రసంగాలను లోకసభ స్పీకర్ ప్రారంభోత్సవం జరిపారు. ఈసందర్భంలో ప్రసంగిస్తూ, ఒక రాష్ట్రంలోని శాసనసభ్యులు కొందరు శాసనసభలో ఓటు చేసినందుకు డబ్బు తీసుకొన్నారని తెలిసిందట్రాడు. డబ్బు ఖర్చు పెట్టగలిగితే మంత్రులు ఖుఖ్ మంత్రులు అయ్యే అవకాశం కూడా ఉన్నదని శ్రీ హుకుంసింగ్ అన్నారు.

ఇతర దేశాలలో పార్టీ ఫండ్ వృద్ధి జరిగి, అర్థికంగా పరిపుష్టి పొందించి ఆత్మధిక సంఖ్యా బలైన పౌరులు విద్యావంతులైన తర్వాత, ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని భారత దేశంలో మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా జరిగిందని శ్రీ హుకుంసింగ్ చెప్పారు.

ఓటర్లు తమ ఓట్లను సద్వినియోగం చేసుకోవటం చూడాలన్నారు. శాసన సభలకూ, పార్లమెంటుకూ సభ్యులను ఎన్నుకొనటంలో ఓటరు ప్రదర్శించే ఆసక్తి నిబట్టి ప్రజాస్వామికపు విజయం అధారపడివుంటుందని లోకసభ స్పీకర్ శ్రీ సింగ్ అన్నారు.

పాకిస్తాన్‌కు 50 అమెరికన్ ఫైటర్ విమానాలు

ఎలాచేరాయో కనుక్కోడానికి అమెరికా దర్యాప్తు

వాషింగ్టన్, జులై 31

ఇటీవల పాకిస్తాన్ అసాధారణమైన అంతర్జాతీయ అయుధ వ్యాపారంలో 50 అమెరికన్ ఫైటర్ విమానాలను కొనేవరకు ఎలాచేరాయో కనుక్కోడానికి అమెరికా ప్రభుత్వం తన దౌత్య ఇతర వర్గాల ద్వారా ప్రయత్నిస్తున్నది.

ఈ వ్యాపారంతో సంబంధమున్న ఇతర దేశాలు కన్నిడు జర్మనీ, ఈరాన్ తో పాటు మరికొన్ని దేశాలు.

అమెరికాలో తయారైన పాటర్ జెట్ విమానాలు కెనడాకు అమ్మబడగా అవి పిమ జర్మనీకి అక్కడి నుండి ఈ రాన్ కు ఆ తరువాత పాకిస్తాన్‌కు చేరినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు వివిధ దేశాల బియ్యం

ఢాకా, జులై 31

థాయిలాండ్ పాకిస్తాన్‌కు 10 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నదని పాక్ వ్యవసాయమంత్రి షుజ్ముద్ దోహా చెప్పిందంటారు.

థాయిలాండ్ తోనవో బ్యాంకూడా మరో 20 వేల టన్నుల బియ్యం పాకిస్తానుకు ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇక కమ్యూనిస్టుదేశాలైన హంగేరీ కూడా పాకిస్తాన్‌కు వచ్చే నెలనుండి ఒక లక్ష టన్నుల బియ్యం సరఫరా చేయనున్నది.

వియత్నాంకు చైనా సహాయం

చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసిన చైనా ప్రధాని ప్రకటన

టోక్యో, జులై 31

అమెరికాకు వ్యతిరేకంగా పోరాడుతున్న వియత్నాం ప్రజలకు సహాయం చేయుటకు కావలసిన ఏర్పాట్లను తైవాపూర్తి చేసినదని ప్రధాని చౌ-ఎన్-లై ప్రకటించారు.

ఇచ్చట జరుగుతున్న అఫ్రో-ఆసియా వ్యతిరేక వత్తిడి పరిషత్ సంబంధములో ఈవిషయాన్ని చైనా ప్రధాని పేర్కొన్నారు.

ఈ సమావేశానికి 21 దేశాల నుండి 156 మంది ప్రతినిధులు వచ్చారు.

అమలుకై ఎల్. ఐ. సి. నుండి రు. 40 లక్షల ఋణము

మురుగునీరు వినియోగపు పైలెట్ ప్లాంటు ప్రారంభోత్సవములో మున్సిపల్ కమిషనర్ వెల్లడి

హైదరాబాద్, జులై 31

హైదరాబాదు — సికింద్రాబాదు నగరాలలో మురుగునీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి పరచేందుకు లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ నుండి నగర కార్పొరేషన్ రు. 40 లక్షల ఋణాన్ని తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ నేడు వెల్లడి చేశారు.

మురుగునీరునుండి ఇంధన వాయువును తయారుచేసే పైలెట్ ప్లాంటు ప్రారంభోత్సవ సందర్భంగా వీరు ఈ సమాచారాన్ని ప్రకటించారు. దీనిని మున్సిపల్ కార్పొరేషన్ సెప్టిక్ పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు రీసర్చి ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుచేసింది. దీనిద్వారా గృహోపయోగానికి ఇంధనవాయువు సంప్రదాయ ఫాస్ఫోరిక్ ఆసిడ్ పొటాష్ తయారుచేయడమే కాక మురుగునీటినుండి వాల్గువేల ఎకరాలభూమి సేద్యానికై నీరుఇవ్వబడుతుంది.

ఎల్. ఐ. సి. నుండి ఋణం నెరవేరితే అల్లాగా మంజూరు కాగలదని శ్రీ అజిత్ సింగ్ తెలిపారు.

ఇట నగరాలలో వివిధ మురుగు కాలువల పథకాలు అమలులోకి రాగల వన్నారు. మురుగునీటిని ఇతర ప్రయోజనాలకు మార్చే ఈ కార్యక్రమము వల్ల కార్పొరేషన్‌కు ఆదనముగా ఆదాయము లభించగలదని కమిషనర్ తెలిపారు.

స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శి కె. బి. లాల్ ఈ పైలెట్ ప్లాంటును ఏర్పరచడంతో మురుగు నీరును వినియోగంలోకి తేవడంలో కొత్తఘట్టం ప్రారంభమవుతున్నదన్నారు.

డిప్యూటీ మేయర్ రహమతుల్లా పారిశుద్ధ్యాల అభివృద్ధి పరచటానికి కమిషనర్ కనబరుస్తున్న శ్రద్ధను అభినందించారు. వీరి శ్రద్ధాసక్తుల వల్ల హైదరాబాద్ నగర అదర్శ నగరముగా తయారు కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పైలట్ పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్ రీసర్చి ఇన్‌స్టిట్యూటు నాగపూర్ డయిరెక్టర్ ఆర్. ఎస్. మెహతా ఈ సందర్భంగా ప్రసంగించారు. పైలెట్ ప్లాంటు పనిచేసే విధానాన్ని వివరించారు.

అరువు విమానాలకంటే జోడెద్దుల బండి నయం

నాన్ ఫెర్రస్ లోహాలపై అన్వేషణ

డా॥ బి. ఆర్. నిరువాన్ పరిశీలక బృందం సిఫారసు

న్యూఢిల్లీ, జులై 31

కొత్త ఖనిజపు గనుల అన్వేషణపై దేశవ్యాప్తంగా సర్వే జరుపాలని డా॥ బి. ఆర్. నిరువాన్ నాయకత్వంలో ఏర్పరచబడిన నాన్ ఫెర్రస్ లోహముల పరిశీలక బృందం సిఫారసు చేసింది. డా. నిరువాన్ జమ్షెడ్‌పూర్‌లోని జాతీయ లోహశాస్త్ర ప్రయోగశాల డైరెక్టర్, ఈ బృందం మూడు నెలల పర్యటనలో దేశంలోని ఖనిజ సంపదను గూర్చి పరిశీలన జరిపింది. భారతదేశం బర్మా, ఆస్ట్రేలియా, మలేషియా, ఇండొనీషియా, ఇరాన్ ఇతర దేశాల నుండి సీసము, తుత్తునాగము రాగి, అటామని, టంగ్‌స్టన్, టిన్ ఇత్యాదియం, ముడి ఖనిజాల తెప్పించుకొనే ఏర్పాట్లను చేసుకోవాలని ఈ లోహాల గనులను మన దేశంలోకనుగొనే దుకు తగు పరిశోధనలు జరిపించాలని ఈ బృందం కోరింది.

విదేశాలపై అతిగా ఆధారపడడం ప్రమాదం: రోదసి విజయం వెనుక అగ్రరాజ్యాల యుద్ధ కాంక్ష: డా. సి. వి. రామన్ హెచ్చరిక

మద్రాస్, జులై 31

స్వయం సమృద్ధిని సాధిస్తేతప్ప దేశానికి భవిష్యత్తులేదని నిన్న ఇక్కడ నోబుల్ బహుమతి గ్రహీత ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. సి. వి. రామన్ హెచ్చరించారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో డా॥ రామన్ స్నాతకోత్సవ సమావేశమై దేశం తన కాళ్ళపై నిలబడలేనప్పుడు నల్లి పురాతన యుగంలోకెళ్ళి జోడెద్దుల బండిపై ప్రయాణించే పద్ధతి మంచిది. మనం స్వయంగా ఏమీ తయారుచేసుకోలేకపోవడం ఇదే తగు సమయం అని చెప్పారు.

విదేశాలనుండి దిగుమతి అయిన ప్రతి వస్తువును మనం కళ్ళకు అద్దుకుంటున్నాం. అక్కడినుండి వచ్చే దానిని మనం సమీక్షించి పరీక్షించి చూసుకోకుండా మనదేశం పారిశ్రామికదేశాలకంటే అధమమైన స్థితిలో వుండగలిగి వస్తున్నాము. ఉదాహరణకు మనలో పెమ్పుపెరిగిపోయి స్వతం తలలోచనకు తిలోదకాలు ఇచ్చేస్తాము. దేశాభివృద్ధికి ఇదే మహాఆటంకముగా తయారైనది. విదేశాలనుండి అప్పు తెచ్చుకుంటున్నాము. సాంకేతిక నిపుణులను అరువు తీసుకొంటున్నాము. క్రమంగా మనం ఏమిటో మనమే నిర్మించుకున్నాము. ఈ పద్ధతి అత్యంత ప్రమాదకరమైనది. అరువు తెచ్చుకొన్న కాళ్ళపై నిలబడే దానికంటే మన మూలాలు వద్దకుల ద్వారా, మన సాంకేతికపరిజ్ఞానంతోనే క్రమము గతిగా సగతి పొంది చదవడం మంచిదని డా. రామన్ మాట్లాడారు.

రోదసి విజయానికి మనిషి యుద్ధ కాంక్ష

ప్రజల కాపరులం

రోదసిలోకి మనిషిని పంపించాలని అగ్ర దేశాలు పడుతున్న తాపత్రయాన్ని డా. రామన్ విమర్శిస్తూ ఈ కార్యక్రమం కేవలం కనిపించని యుద్ధ కాంక్ష జాగిపుడం చెప్పారు.

చంద్రుడిపో ఏమున్నదో పరిశీలించడానికి మాకు ఖర్చు మీరి పంపుతున్నామని చెప్పడం కేవలం కపటం, కోట్లు కొలది డాలర్లను వ్యయం చేసి రోదసి ప్రయోగాలు అనుసరిస్తున్నందుకు మానవ్యవస్థకు కలిగే ఆనవ్యాంచకుండుతున్నామని ఆయన తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అధునిక విజ్ఞాన శాస్త్రం ఈ విధంగా క్రమంగా వ్యతిరేకం కలిగి దిగుమతి అయినా విజ్ఞాన శాస్త్రం పాటిస్తున్న ఈ భయంకరమైన అభివృద్ధికి అవకాశమని డా. రామన్ అనవలసినదని తెలిపారు.

గోదావరి వరదనీటి మట్టం తగ్గుదల

రాజమండ్రి, జులై 31

గోదావరిలో వరద నీటి మట్టం తగ్గుతున్నది. ధవళేశ్వరం ఆనకట్టవద్ద గోదావరి నీటిమట్టం 9.8 అడుగులు ఉన్నది. ఇది నిన్నటికన్నా ఒకఅడుగు పడుతుంగుతాయి తక్కువ. గోదావరి బిడ్డివద్ద నీటిమట్టం నేడు 5.8 అడుగులు ఉన్నది.

నాగాతిరుగుబాటు నాయకులతో సంప్రదింపులు

10, 11 తేదీలలో జరుపడానికి ప్రధాని అంగీకారము

న్యూఢిల్లీ, జులై 31

నాగా తిరుగుబాటు నాయకులతో అగస్టు 10, 11 తేదీలలో సంప్రదింపులు జరుపుటకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమసుముఖత్వాన్ని వెల్లడి చేశారు.

నాగా తిరుగుబాటు నాయకులు ఈ తేదీలను ఆ గిరిజనులు కోహిమా నుండి వస్తున్న వార్తలు ప్రకారమైతే ఈ తేదీలందు నాగా సమస్యపై పార్లమెంటులో జరుగగల చర్చకు తప్పదు.

ఇకపుడు శీతం ఆ గిరిజన ప్రదేశపు లదు భారత యూనియన్‌లో అంతర్భాగంగా నాగా భూమిని గుర్తించి ఎట్టి పరిష్కారమైనా భారత ప్రభుత్వం సానుభూతితో ఆలోచించగలదని నాగాల్యాండుకు స్వతంత్ర ప్రతిపత్తి ఇచ్చే ప్రసక్తేలేదని ప్రధాని శ్రీమతి గాంధి నాగా తిరుగుబాటు నాయకులకు స్పష్టము చేసిన పక్షంగా పరిశీలకులు ఎరుగుదురు. ఈపరిధిలోనే నాగా రహస్య ఉద్యమ నాయకులు ఈ సమావేశానికి ఏ విధమైన ప్రతిపాదనలు చేయాల్సి ఉంటుంది.

కొండ తెగల సభ విజ్ఞప్తి

ప్రశాంత వాతావరణములో నే నాగా సమస్యపై భారత ప్రభుత్వముతో సామరస్య పూర్వకమైన సర్దుబాట్లను చేసుకొనడము తమకు నాగా తిరుగుబాటు నాయకులకు ట్యూఎన్ సాంగ్‌లో జరిగిన కొండతెగల సభ బాగు విజ్ఞప్తి చేశారు. మొన్నటివన్నా ఈ సభ జరిగింది దీనికి ఈ జిల్లాలోని అరు తెగల నాయకులు హాజరయినారు. ప్రాంతీయ ఉద్యమ నాయకులు గూడా కొండరు హాజరయినారు. దీనిలో నాగా భూమి సమాచారం ట్యూఎన్ సాంగ్ వ్యవహారాల మంత్రి అకుమ్ ఇమ్‌లా. గు ప్రాంతీయ స్వయం ఉద్యమ నాయకుడు టోగ్గి చర్చి నాయకులు రెవరెండ్ లాంగ్లిఆవో దారావు మూడువేల గ్రామస్థులు హాజరయినారు. ఈ సభ శాంతియుతంగా నాగా సమస్యకు భారత ప్రభుత్వంతో తుది పరిష్కారాన్ని సాధించాలని కోరింది.

శాంతి ప్రయోజనాలకే రోదసీ వినియోగం

అమెరికా, రష్యాలు ప్రతిపాదించనందుకు భారత ప్రతినిధి నిరసన

న్యూఢిల్లీ, జులై 31

రోదసి వినియోగముపై అన్యరాష్ట్రసమితి లీగల్ కమిటీ చర్చించిన సందర్భములో, చంద్రుడు, కక్ష్యలోని శాశ్వత, రోదసీ వంటివి శాంతియుత కార్యాలకే వినియోగించాలని భారత దేశము ప్రతిపాదించింది.

ఒట్టి ప్రతిపాదనకు అంగీకరించినట్లే అగి ఒప్పందములు శాశ్వతము ఉంటుందని భారత ప్రతినిధి శ్రీ కృష్ణారావు అన్నారు.

ఇటీవలే జరిగిన ఈ సమావేశంలో అమెరికా, రష్యాల ప్రతిపాదనలు చర్చించారు.

వియత్నాంపై అమెరికన్ బాంబింగ్

సైగాన్, జులై 31

ఉత్తర దక్షిణ వియత్నాంలను వేరు చేస్తున్న నిస్సైనిక ప్రాంతంపై నేడు మొదటి సారిగా అమెరికన్ విమానాలు బాంబులు జరిపినట్లు అమెరికన్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ఉత్తర వియత్నాంను దక్షిణ వియత్నాంలోని దొంగచాటుగా చొచ్చుకొచ్చే వస్తున్న ఉత్తర వియత్నాం సైనికులను అటకాయించడానికి ఈ బాంబులు వేయడం జరిగినదని ఆ ప్రతినిధి వివరించారు.

ప్లానింగ్ కమిషన్‌ను రద్దుచేయాలి

దేశ ఆర్థికస్థితి చక్కబడుచుకొనే జనసంఘము సూచనలు

న్యూఢిల్లీ, జులై 31

మన ఆర్థిక ప్లానింగ్ విధానాలలో విప్లవాత్మకమైన మార్పును తీసుకొని రావడానికి తొమ్మిది అంశాల కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తూ జనసంఘము ప్లానింగ్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరింది.

విదేశీ ఆర్థిక సహాయాన్ని మానాలని ఆహార మండలాలను రద్దు చేయాలని సమాజాభివృద్ధి పథకాలను నిలిపివేయాలని భారత సేవక సమాజాన్ని రద్దు చేయాలని కూడా జనసంఘము కోరుతున్నది. జనసంఘ ప్రధాన కార్యదర్శి దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రతినిధులకు ఈ సమాచారాన్ని తెలిపారు. హింసా చర్యలు, దహనాలు, దోపిడీలకు దిగకుండా ప్రజా దోళనలను సాగించడానికి ఒక నియమావళిని సిద్ధ చేసుకొనడం మంచిదని కూడా వీరు పార్టీలకు సలహా ఇచ్చారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలను వ్యతిరేకించడం జనసంఘము త్వరలో దేశవ్యాప్తంగా అందోళనకు పట్టబద్ధమవుతుందని ఆందోళనకు ప్రారంభించగలదని తెలిపారు.

కామరాజ్, ప్రధాని ఇందిర సోవియట్ పర్యటనలు

సాంప్రదాయక స్నేహాన్ని బలపరుస్తున్నాయని ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, జులై 31

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సోవియట్ యూనియన్ సందర్శన ప్రపంచ శాంతికి ఇండియా సోవియట్ స్నేహానికి దోహదకారి కాగలదని సోవియట్ మ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా ఒక వ్యాసంలో పేర్కొన్నది.

ప్రావ్దా శ్రీమతి ఇందిరా గాంధి కామరాజ్ పర్యటనలను ప్రస్తావిస్తూ ఉభయ దేశాలమధ్యగల సాంప్రదాయకమైన స్నేహపూర్వక భావాలు వీరి రాకవల్ల బలపడినాయని శాంతి సాధనకృషిలోను అంతర్జాతీయ ఉద్రిక్తతల సడలించడంలోను భారత-సోవియట్ స్నేహం ప్రాధాన్యాన్ని వహిస్తుందని ఈ పత్రిక వ్రాసింది ఆగ్నేయాసియాలో అమెరికన్ సామ్రాజ్యవాదులు దురాక్రమణ చర్యలు పెరుగుతున్నాయని ప్రావ్దా ఈ వ్యాసంలో మాట్లాడించింది.

వియత్నాం యుద్ధం విస్తరించే ప్రమాదం

ఉథాంట్ ఆందోళన

న్యూయార్క్, జులై 31

న్యూయార్క్‌లోని వైఖరిని తెలుసుకున్న తర్వాత ఇక తవిష్యత్తులో నిర్ణయాన్ని యర్గం ఘోరపరిణామాలకు దారితీసే ప్రమాదమున్నదని నిన్న ఇక్కడ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రకటించారు.

ఉథాంట్ విస్తృతిపరక మాస్కోలో పర్యటించి తిరిగి న్యూయార్కు వెళ్ళిపోతున్నారు.

రష్యా ఉత్తర వియత్నాంకు అన్ని విధాల సహాయము అందించగలదని ప్రకటించిన తర్వాత ఉథాంట్ కు పోలికలు జాయదుల స్పష్టీకరణలో రాలేదే ప్రమాదము అవగతమైనది.

ఆయన నిన్న సాయంత్రం న్యూయార్క్‌లో అగినప్పుడు ఈ ప్రమాదాన్ని సూచించారు కాని వివరాలు వెల్లడించలేదు.

ఆర్జించినా యూనివర్సిటీలో విద్యార్థులతో పోలీసులు ప్రొఫెసర్ల సమ్మె

బ్యూనస్ ఏర్స్, జులై 31

బ్యూనస్ ఏర్స్ యూనివర్సిటీలో గత రాత్రి విద్యార్థులు ప్రొఫెసర్లు యూనివర్సిటీ ఆవరణలో ఆందోళనలు సమ్మెచేశారు. వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి జరిపి బాష్పవాయు ప్రయోగంచేశారు. 88మంది విద్యార్థులు, 17మంది పోలీసులు గాయపడ్డారు.

ఈయూనివర్సిటీని విద్యామంత్రిత్వశాఖ అధికారంలోకి తెస్తూ జర్జిటినా ప్రెసిడెంట్ ఒక డిక్రీ జారీచేశారు. దీనికి వ్యతిరేకంగా నిరసనగా విద్యార్థులు ప్రొఫెసర్లు విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తికోసం ఆందోళనచేస్తున్నారు.

పోలీసులు నిన్నరాత్రి ఈసందర్భములో 150మందిని అరెస్టుచేశారు.

ఉక్కు పరిశ్రమపై కంట్రోళ్ల రద్దు నమస్య

పరిశీలించ వలసి ఉన్నదని ఉక్కు మంత్రి సూచన

న్యూఢిల్లీ, జులై 31

వినియోగదారులకు అసౌకర్యంలేకుండా ప్రస్తుతపరిస్థితిలో ఉక్కు పరిశ్రమ మీది కంట్రోళ్ళను తొలగిస్తూ పని ఉక్కుశాఖ మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ అన్నారు.

ఉక్కు సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ కంట్రోళ్లు తొలగించ వలసిన విషయాన్ని పరిశీలించవలసి ఉన్నదన్నారు.

రేస్టాయి కర్మాగారం వల్ల లాభం ఉన్నది అన్న విషయం చర్చకు వచ్చింది.

ఈ విషయాన్ని ఇంకా సులభముగా నిర్ణయించలేమని చెబుతూ ఈ రంగంలో పరిణామాల అభిప్రాయాన్ని వేచి చూడాలని శ్రీ సింగ్ అన్నారు.

ఉక్కు ఉత్పత్తి కొనుగోలులో అందరికీ సమానంగా ప్రభుత్వాధికారి అధిప్రాధాన్యము ఇవ్వబడుతున్నదన్న ఫిర్యాదును పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

ముఖ్య ప్రకటన

రూపాయి విలువ తగ్గింపు వలన విదేశములనుండి దిగుమతి అయ్యే వస్తువుల ధరలు చాలా పెరిగినందున పత్రికలకు అధిక భారము ఏర్పడినది దీనిని కొంతవరకు సర్దుబాటు చేసుకొనుటకై మా పత్రికలో ప్రకటింపబడు ప్రకటనలపై

1966 ఆగస్టు 1వ తేదీనుండి

10% సర్‌ఛార్జి విధించుటకు

మా డైరెక్టర్లు నిర్ణయించినారు గనుక 1-8-1966వ తేదీనుండి వెలువడు ప్రకటనల ఛార్జీపై సదరు సర్‌ఛార్జి విధించబడగలదని ఇందుమూలముగా ప్రకటన కర్తలందరికి తెలియపర్చడమైనది గనుక ప్రకటన కర్తలందరు ఈ సర్‌ఛార్జి గమనించి మాతో ఏకీభవించి మాకు తోడ్పడగలరని ఆశించుచున్నాము.

జనరల్ మేనేజర్.

ANNOUNCEMENT

Due to Devaluation, the Newspaper Industry is facing a serious crisis owing to higher cost of imported materials. To reduce the adverse effect on the Newspaper, it has been decided by the Board of Directors that a SURCHARGE of 10% be levied on all types of advertisements Published in Golkonda Patrika on and from 1st August 1966. All Advertisers are therefore requested to note the levey of SURCHARGE effective from 1st August 1966 and Co-operate with the management at this critical time.

General Manager.

సిగరెట్లు కాల్చేవారికి సూచన

నష్టంకంటే ఎక్కువ కాల్చవద్దని హెచ్చరిక

హామ్‌బర్గు, జులై 31

పొగ|తాగటానికి పుట్టుకకు సంబంధమున్నదా అనే విషయంపై జర్మనీలో పరిశోధన జరుగుతున్నది. సిగరెట్లు కాల్చే యంత్రాలు తుదిపరిశోధనలో ప్రముఖమైన పాత్రను వహించుతున్నాయి. సిగరెట్‌ను చివరి వరకూ కాల్చటంవల్ల ఆరోగ్యం భంగపడుతుందని సగము కాల్చిపారేయటంవలన అపాయము లేదేమోనని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

అందుకే సిగరెట్ పూర్తిగా కాల్చవద్దని డా॥ డాన్‌టెన్‌విల్ హెచ్చరిస్తూ ఈ విషయంలో అమెరికన్‌లను అనుసరించటం ఉత్తమమని సూచిస్తున్నాడు. అమెరికన్‌లు సిగరెట్ పూర్తిగా కాల్చరు. సగముకాల్చి విసిరి పారేస్తారు. (యు.పి.ఎస్.)

ప్రొ. విస్సాఅప్పారావు కాలధర్మం

హైదరాబాదు, జులై 31

ప్రఖ్యాత సంగీత శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ విస్సా అప్పారావు నిన్న సాయంత్రం ఇక్కడ కాలధర్మం చెందారు. ఈయన వయస్సు 84 సంవత్సరాలు.

సంగీతంపై, విజ్ఞానంపై ప్రొఫెసర్ అప్పారావు పెక్కు గ్రంథాలు రచించారు. ఆలిండియా రేడియో సంగీత విభాగానికి చెందిన కేంద్ర పలహారాల సంఘంలో కొంతకాలం సభ్యులుగా వున్నారు. వీరి రచనల్లో శ్రేయస్యే వివాలు, త్యాగరాయ కీర్తనలు (బాల్యాన సహితం)కూడా వున్నాయి.

కూచిపూడి నాట్యం పునరుద్ధరణకై ఎంతో కృషిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అర్జున అవార్డు సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాలు ప్రొఫెసర్ అప్పారావు

ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవాలు

న్యూఢిల్లీ, జులై 31

ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాల కార్యక్రమములో ఎర్రకోటలో జాతీయ పతాకావిష్కరణ జరిగి ప్రధానమైంది.

పతాకావిష్కరణ తదనంతరము ప్రధాన మంత్రి ప్రసంగము, ఆ తరువాత జాతీయ గీతాలాపన ఉంటుంది. అంతకుముందు సాయుధ దళాలు, పోలీసులు ప్రధాన మంత్రికి సమష్టిగా గార్డు ఆఫ్ ఆనర్ సమర్పిస్తారు.

రాష్ట్రపతి భవన్ వద్ద విందు జరుగుతుంది.

ఆగస్టు 15వ తేదీన దేశమంతటా పెలవు ప్రకటి చబడుతుంది.

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భములో సైనిక విన్యాసము ఉదయం ఢిల్లీలో ప్రభుత్వ భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించడము జరగదు. అయితే రాష్ట్రప్రభుత్వాలు కేంద్ర పాలిత ప్రాంతాలు విన్యాసాలను యేర్పాటు చేసుకోవచ్చును.



న్యాయశాఖామంత్రి శ్రీ పి వి నరసింహారావు జులై 25వ రాజమండ్రి సెంట్రల్ జైలులో ఒక పిటిషన్ పెర్ యూనిట్‌ను ప్రారంభోత్సవము చేశారు. ప్రొబేషన్ డైరెక్టరు శ్రీ ఆర్. విజయరావు అధ్యక్షతవహించారు.

ద్రవ్యోల్బణ నిరోధానికి బ్రిటన్‌లో కొత్తపట్టు

లండన్, జులై 31

ఆ లాపతిడి పన్నిరవ్వటికి ఉత్పత్తిదారులూ, అదాయాల విభాగానికి పటిష్ఠంచేసి ప్రత్యేకాధికారాలను సంక్రమింపజేసుకునే ఉద్దేశాన్ని బిటిష్ ప్రభుత్వం వదులుకోవలేదు

ప్రత్యేక సందర్భాలలో ధరలూ, అదాయాల పెరుగుదలను నాలుగు నెలలవరకూ నిలిపివేసే అధికారమిచ్చే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనది. ద్రవ్యోల్బణధోరణులను నివారించే యత్నమిది.

కార్మికసంఘాలూ యజమానులూ స్వచ్ఛగా సంప్రదింపులు జరుపుకునే పవిత్రమైన పద్ధతిలోనూ, సమంజసమని తమకు తోచినట్లు వేతనాల ధరలను కంపెనీలు నిర్ణయించే పేత్రంలోనూ ప్రభుత్వం యీవిధంగా కలిపించుకొనడం ముందెన్నడూ జరిగి ఉండలేదు. సరికొత్త తీరులో బిటన్‌లో రూపొందించుతున్న ధరలూ ఆదాయాల విధానంలో ఇటీవల జరిగిన పర్యాటు ఇది. అదనగా ప్రాయికంగా పూర్తి ఉద్యోగ సౌకర్యాలూ, వస్తువులకు అధికాధిక గిరాకీకింద్రే అర్థికవ్యవస్థలో లభించే అవకాశాలను అధికాధిక ప్రయోజనాలకు ఉపయోగించుకొనవద్దని వాణిజ్య సంస్థలకు, కార్మిక సంఘాలకూ ఈ విధానం విజ్ఞప్తిచేస్తున్నది.

ధరలను స్థిరపరచడం పొనీ పరిశ్రమలలో బిటన్ పోటీ చేయటలేని దేశాలలో ధరలనుంచే ఎక్కువ ఇతరుగా ఉంచేట్టు చేయడం జరుగుతుంది. ఆధిక్యోత్పత్తి సాధించడం విలువగా వేతనాల పెరుగుదలను వివిధ దశలకు వ్యాపింపజేయడం ఇదుకు సంకల్పించిన ఉపాయం.

ఈవిధానం వివిధవర్గాలలో అమలు జరుగుతుంది. ఆచరణలో యీవిధానానికి కట్టుబడి ఉంటామని యజమానులూ, పనివారూ కిందటి సంవత్సరం ప్రభుత్వానికి జ్ఞాపనం చేయడం ఇదే మొదటిసారి. దైనందిన అమలుపరచలో యీవిధానానికి కట్టుబడి పుండ డేట్టు తమ సహచరులను ప్రోత్సహించడానికి యజమానులూ, పనివారూ, ప్రభుత్వమూ కృషిచేశారు. ఇంకా చేస్తున్నారు. ఈవిధానాన్ని కించపరిచేట్టు కనిపించేవేతనాల పెరుగుదల, ధరల పెరుగుదల సందర్భాలను దర్యాప్తుచేసే ధరలూ ఆదాయాల మండలి ఏర్పాటైనది. అంతేకాదు, ఆ దాయాల విధానదృష్ట్యా వేతనాల సమస్యను ప్రభుత్వం పరిశీలించవలసిరావడమే అధికంగా యీ సమస్య పరిశీలించే పద్ధతిని ప్రభుత్వమూ పరిశీలించే ప్రకారం కేడ్స్ యూనియన్ కాంగ్రెసు రూపొందించినది.

కొత్త అధికారాలు

పలువిధాల యీయేర్పాట్లను పటిష్ఠం చేస్తుంది కొత్త బిల్లు. కొన్ని కొత్త అధికారాలు ఈబిల్లు ప్రకారం ప్రభుత్వానికి లభించుతవి. ఈబిల్లు కింద నలు అమలులోకివస్తే 1. వేతనాలను లేదా ధరలను పెంచదలిచితే, వాటి అమలులోకి తీసుకురాకముందే ప్రభుత్వానికి అనంగతిని తెలియజేయవలసి ఉంటుంది. 2 ఆతరువాత వాటిలో పేటెనైనా వాయిదా-ఆదాయాల మండలికి నివేదించే పక్షంలో పెరుగుదల అమలులోకి రాకుండా మరో మూడు నెలలవరకూ లేదామండలి తన నివేదికను పంపించేవరకూ ఆగిపోతుంది. 3. పెరుగుదల చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం అభిప్రాయపడితే పక్షంలో మండలి సిఫార్సులకనుగుణంగా పెరుగుదల ప్రతిపాదనలను సవరించే సంగతిని ఆయా సంస్థలతో లేదా కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చించవలసి వుంటుంది. అయితే తన అభిప్రాయాలను యజమానుల మీదగానీ పనివారి మీదగానీ రుద్దే అధికారం ప్రభుత్వానికి ఉండదు. పెరుగుదలను అమలు జరపవద్దని ఆదేశించే ఉత్తరవులను ఉల్లంఘించేవారిని శిక్షించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

అయిష్టగానే కంపెనీ డివిడెండ్ల పెరుగుదల విషయంలో కొన్ని సౌకర్యాలను ప్రభుత్వం యీ బిల్లులో పొందుపరచినది. లాభాలనేవి సంస్థ సామర్థ్యానికి మాపన. కనుక పైన వివరించిన పెరుగుదల ప్రస్తుత నిబంధన కెంపెనీ డివిడెండ్లు పెరుగుదలకు వర్తించదు. డివిడెండ్లు చాలా పెంగి ధరలు అధికాధికంగా పెరిగినపని ఒకదమైతే ఇడ్యా పన్నులను ఎక్కువ చేస్తారు.

ప్రత్యేక సందర్భాలను ఎప్పుడూ పరిశీలించుతూంటే అధికారం ధరలూ ఆదాయాల మండలికి ఈబిల్లు ఇస్తున్నది పిటర్సింటనీబట్టి బిటిష్ ఆర్థిక వ్యవ

భారతీయ వార్తా చిత్రం

ఈనెల 29వ తేదీన దేశవ్యాప్తముగా విడుదల కానున్న భారతీయ వార్తా చిత్రములో కాశ్మీరు లో బాగార్జునసాగర్ ప్రాజెక్టు పని లో విమగ్నులై ఉన్న ఉద్యోగులు ప్రసంగాలలో కొన్ని భాగాలు చేర్చారు. ఫొను అధ్యక్షులు రిగోల్ ప్రత్యేక దూత శ్రీ జేన్ సెయింటిని, అమెరికా ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అర్విల్ ఫ్రీడ్‌మన్ భారతదేశ పర్యటన కాలంలో దృశ్యాలుకూడా ఈ చిత్రములో చేర్చారు. ధరలు పెరగకుండా వివారించేందుకు ఢిల్లీలో పర్యాటైన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశము, కేరళలో హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవము, కాలువ దృశ్యాలు కూడా ఈవార్తా చిత్రములో చూడవచ్చును.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విడుదలకు సిద్ధం

హైదరాబాదు, జులై 31

140 కోట్ల వ్యయంతో కారిఎత్తున కృష్ణానదిపై నిర్మించబడిన ఐతిహాసిక పాత్ర నాగార్జునసాగర్ ప్రాజెక్టు వినియోగానికి సిద్ధంగావుంది. ప్రాజెక్టులో ఒక భాగాన నీరు విడుదల పారంభోత్సవానికై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని ఆహ్వానించడానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 23న ఢిల్లీ వెళ్తారు.

ప్రధాని (శ్రీ) నెహ్రూ ఈ ప్రాజెక్టుకు 1955 డిసెంబరులో శంకుస్థాపన చేశారు.

ఆగస్టు 4వ పరీక్షకై ప్రాజెక్టు నుండి కుడి, ఎడమ కాలువల్లోకి నీరు విడుదలచేస్తారు. 470 అడుగుల ఎత్తున వున్న ఈ జలాశయానికి మానవ నిర్మిత ప్రాజెక్టు ప్రపంచంలో ని పెద్ద ప్రాజెక్టు లలో మూడవది. కుడి,ఎడమ కాలువలు క్రమంగా 56,75 మైళ్ళపొడవుంటాయి

ప్రస్తుతం నీరు మళ్ళించిన వెంటనే 5 లక్షల ఎకరాలకు పైగా భూమి సాగులోకి వస్తుంది. డామ్ 610 అడుగుల ఎత్తుకురాగానే అంచనా ప్రకారం 28.14 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది

సూరత్‌ఘర్ దశమ వార్షికోత్సవం

కొత్తఢిల్లీ, జులై 31

పది సంవత్సరాల క్రితం భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవనాడు ఒక సోవియట్ ట్రాక్టరు సూరత్‌ఘర్ ప్రభుత్వ వ్యవసాయక్షేత్రపు పొలాన్ని మొట్ట మొదటగా దున్నింది. భారత సోవియటు ప్రజల మైత్రికి చిహ్నమైన కరోవస్థ యీ విధంగా ప్రారంభమయింది.

పది సంవత్సరాలు గడిచిన తర్వాత యీనాడు సూరత్‌ఘర్ వ్యవసాయ సంస్థ మహత్తర విజయాలు సాధించిందని నిర్ఘంటుగా చెప్పవచ్చును. తరుణ అసియా దేశాల్లో సూరత్‌ఘర్ యంత్రాలతో పనిచేసే అత్యంత పెద్ద వ్యవసాయక్షేత్రం. మేలురకం విత్తనాలను యిది సరఫరాచేస్తుంది. అంతేగాక మామిడి నిమ్మ మొదలైన మొక్కలను కూడా ఉత్పత్తిచేసి పంపిణీ చేస్తుంది. ఉత్తర ప్రదేశ్, దేశంలోని కరిగర రాష్ట్రాలకు సరఫరా చేస్తుంది. జాతీయోద్యమ సంగ్రామం కొనసాగిందని తెలుసుకొని సూరత్‌ఘర్‌లో పని చేస్తున్న శిక్షణముందు గౌరవప్రదంగా తలవంచాలి.

నాగార్జునసాగర్‌పై కొత్త డాక్యుమెంటరీ చిత్రం

బొంబాయి, జులై 31

నాగార్జునసాగర్‌లో ప్రజా జీవితానికి సంబంధించిన వివిధ అంశాలనువివరిస్తూ ఫిల్మ్ శాఖ కొత్తగా తీసిన డాక్యుమెంటరీ చిత్రము ఈనెల 29వ తేదీన దేశవ్యాప్తముగా విడుదల అవుతుంది. నాగార్జునసాగర్‌లో ప్రజల జీవన సమూరాలు పెంపొందించ దెత్యుదానికి, మొత్తము సమాజ సంక్షేమాభివృద్ధి కోసమే కాక విడిగా వ్యక్తి సంక్షేమాభివృద్ధి కోసమూకూడా ఎలా శ్రీకృషి అవుతుంది అనేది చిత్రములో వివరించారు.

వియత్‌నాంపోరాటంపై ఉథాంట్ అభిప్రాయం

మాస్కో, జులై 31

వియత్‌నామ్‌పోరాటం ఇదేవిధంగా కొనసాగితే దానిలో మరికొన్ని రాజ్యాలు ఇరుక్కొని ప్రపంచ సంగ్రామంగా మారగల అవకాశము కలదని తాము విశ్వసిస్తున్నామని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఇచ్చట పేర్కొన్నాడు. ప్యారిస్‌కు బయలుదేరేముందు ప్రతినిధులతో మాట్లాడుతూ పై అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

సిక్కింద్రాబాదుకు కొత్త తపాలా విభాగం

హైదరాబాద్, జులై 31

సికింద్రాబాదుకు ఒకకొత్త తపాలా విభాగాన్ని భారత ప్రభుత్వము మంజూరు చేసింది. పైనికి సిబ్బంది అవసరాలు తీర్చడానికి తరలి తపాలా సౌకర్యాలను మెరుగు పరచడముతో పాటు ప్రజలకూ, వ్యాపార వర్గాలకూ మధ్య అనుసంధానము సాధించడానికిగాను ఈకొత్త డివిజన్ ఏర్పాటవుతున్నది. సికింద్రాబాదు జాంబాగ్ స్క్వేర్, మహీంద్రాబాద్, చిక్కడపల్లి, యూనివర్సిటీ ప్రాంతాలూ ఘట్కేసర్, ఫర్గి, బిలాలాబాదు, కాందూరు, మేడ్చల్ తాలూకాలూ ఈ కొత్త తపాలా విభాగము కిందకు వస్తాయి. ఈకొత్త డివిజన్‌కు చెందిన పోస్టాఫీసుల మానిటరింగ్ కార్యాలయము, ప్రధానికి, హైదరాబాదు కుల్‌సేటులోని హైదరాబాద్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయ భవనములోనే ఉంటుంది. సికింద్రాబాద్ పోస్టల్ డివిజన్‌కి, శ్రీ టి. కె. వి. కాశాచారి, సూపరింటెండెంట్‌గా పదవి స్వీకరించారు.

మృదానులో అంధులకు ప్రాథమిక శిక్షణ

2.5 లక్షల రూపాయల అమెరికన్ విరాళం

మద్రాసు, జులై 31

అమెరికా ప్రభుత్వం మంజూరుచేసిన 2,54 640 రూపాయల విరాళంతో పూందమల్లి (పూనమల్లి)లోని అంధుల ప్రభుత్వ పాఠశాలలో గుడ్డివారికి పనులనేర్పే శిక్షణ కార్యక్రమము ఒకటి ఏర్పాటు చేస్తారు.

దక్షిణ భారతదేశంలోని అమెరికన్ కాన్సుల్-జనరల్ డా॥ ఆల్బర్టు విఫ్రాంక్లిన్ ఈ విరాళంలో మొదటి కిస్తా 1 09,880 రూపాయలచెక్కును మద్రాసు ప్రభుత్వ సెక్రటరీ ఎడ్యుకేషనల్ డైరెక్టరు ఎం.డి. పాల్‌కి అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.వి. నందగోపాల్ సమక్షంలో అందజేశారు.

శ్రీ నందగోపాల్ ఈకార్యక్రమం ముఖ్య ఇన్వెస్టిగేటరుగా పనిచేస్తారు. ఈకార్యక్రమ నిర్వహణలో అమెరికా ప్రభుత్వ వృత్తి పునరావాస శిక్షణ కార్యాలయంవారి సహకారం ఈయనకి లభిస్తుంది.

పూందమల్లి కార్యక్రమం పరంగా ఒక టైపింగ్ వర్క్‌షాపు 80 మంది విద్యార్థులు, అధ్యాపకులకు పరిపోయే ఒక వాష్టలు ఏర్పాటు చేస్తారు.

ఈ వర్క్‌షాప్ లేఖలు ప్రింటింగ్ ప్రెస్సులు, కూర్పు, ప్యాకింగ్ వగయిరా అనేక పనులలో గుడ్డివారికి శిక్షణ ఇస్తారు ఏయేఅంశాలలో శిక్షణ ఇవ్వాలి అనే విషయం నిర్ణయించే వారితో మద్రాసు పారిశ్రామికవాడలోని పారిశ్రామికులుకూడా ఉండారు. శిక్షణపొందిన అంధుల ఉద్యోగుల కల్పనకు ఇది అవసరం.

ఇంతవరకు అంధుల వృత్తులు చాలా పరిమితమైనట్టివి సాధారణముగా బుట్ట అల్లికం, వడగం, సంగీతము వంటి వాటికి మాత్రమే గుడ్డివారు పనికి వస్తున్నారు.

పూందమల్లిలోని అంధుల పాఠశాల 1930లో స్థాపించబడింది. ఇప్పుడు ఆ పాఠశాలలో 800 మంది బాలాంధ బాల బాలికలు చదువుకొంటున్నారు. ఆ పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి వరకూ చదువుకోవచ్చు. ఆ పాఠశాలలోని పారిశ్రామిక విభాగములో అంధులు పేముల్లకం, వేళగడ చేస్తున్నారు.

ఎలాంటి పరిశ్రమలలో అంధులు పనిచేయవచ్చు పనులుంటాయో ఏయే విషయాలలో అంధులు నైపుణ్యం చూపగలరో పరిశీలన జరుగుతున్నది ఆయా వృత్తులకు తగిన పనులేవో నిర్ణయించటానికి కూడా ఈ పరిశీలనలో ఒక్కొక్కరిని పరీక్షించటం జరుగుతుంది. శారీరకంగా, మానసికంగా, సాంఘిక పరిస్థితులదృష్ట్యా, పదువులదృష్ట్యా జరిగే ఇట్టి పరీక్షల ద్వారా వ్యక్తుల శక్తి సామర్థ్యాలు వ్యక్తంకాగలవు. ఆయావ్యక్తులకు సరిపోయే వృత్తులను నిర్ణయించవచ్చు. ఇప్పుడు ప్రాథమిక దశలోనే కొత్త శిక్షణ కార్యక్రమం పరంగా ఈ పరిశీలనలు జరుపుతారు.

స్థలో కొత్తధోరణి! అస్కారం కల్పించారని తెలుస్తున్నది.

ఈబిల్లు ప్రజాస్వామికరోజుముందు రోజు శ్రీ ఫాక్ కజిన్స్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆదాయాల విభాగానికి, ఈబిల్లుకూ జాతీయ పూర్తిగా వ్యతిరేకనని శ్రీ ఫాక్ కజిన్స్ విశదంచేశారు. ఈవిధంగా వేతనాలను స్తంభింపజేసే యత్నం జరుగరాదని, అధికోత్పత్తిని సాధించడమే పరిష్కారమని అభిప్రాయపడినారు.

కాని, ప్రస్తుత బిటిష్ ఆర్థిక వ్యవస్థలో ఆదాయాల విధానమూ, కొంత నిగ్రహమూ అవసరమని ప్రభుత్వమే కాక యజమానులలో ఎక్కువమంది, కార్మిక సంఘాలూ కూడా గుర్తించినవి.

లేఖావళి:

ఎండమావుల వంటిది ఎంప్లాయిమెంటు ఆఫీసు

అయ్యా!

నేను ఎంప్లాయిమెంటులో తెలుగు పండిట్‌పదవికొరకై తేది 27.8.64న పేరు నమోదు చేయించితిని. నేటికి దాదాపు రెండు వత్సరములుగడచెను. ఇ తవరకు ప్రభుత్వమెట్టి పదవీ చూపించలేదు.

గత వత్సరము తేది 7-8-65న డి.ఇ.ఓ హైదరాబాదు విటి ఆఫీసులో ఇంటర్వ్యూ జరిగినది నన్ను మరచిపోగా నేను వెళ్ళి శ్రీ అర్జునదాసుగారిని కలుసుకొని ఎంప్లాయిమెంటు నుండి 11.8.65న విద్యాశాఖాధికారి దగ్గరకుపోయితిని. అదట 25-8-65 అప్లికేషన్ తీసికొనిరి. ఇ తవరకుద్యోగమేలేదు.

ఈ సంవత్సరం నిజాం|బాబాద్ డి.ఇ.ఓ ఆఫీసులో 21.6.66 ఇంటర్వ్యూ జరిపిరి. యథా ప్రకారముగా ఎంప్లాయిమెంటు రుసుము చిరిపోయి మూడు నెలల కొకపర్యాయము పోస్టుద్వారా క్షేమసమాచారములు తెలుపుచున్నాను. ఇ తవ మర్థపరిపాలనగలంపీరుపై శ్రద్ధచూపువారిలేరు. నిరుద్యోగులు పడుచున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుఉపాధ్యాయుల కొరత కలదని రేడియోద్వారా ప్రతిరోజూ ప్రకటనలు జరుగుచునే యున్నది. విచారించి చూడగా అందరికొరకు ఉద్యోగములకు అంతకొరగియున్నదని సందేహము లేకుండా తెలియుచున్నది.

ఇట్లు

ఉద్యోగార్థిలాసి

హైదరాబాదు

ఆహార కార్పొరేషన్ను రద్దుచేయాలి

సిద్దిపేట పంచాయత్‌సమితి అభ్యర్థన

సిద్దిపేట, జులై 31

సిద్దిపేట పంచాయత్‌సమితి కర్ర పళ్ళనమావేశం 29వ తేదీనాడు జరిగినప్పుడు ఈ దిగువ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది

"ప్రభుత్వ ఆహార విధానములో ప్రభుయిష్టముగా వుండుటవలన ఇటు రైతులు అటు వినిమయదారులు రెండూ తీవ్రబాధలకు గురిచేయుచున్నారు దీనికంతకు కారణము ఆధిక లాభాలు గడించుచున్న ప్రయివేటు ఆహార కార్పొరేషన్ లాంటి సంస్థలు కాబట్టి వాటిని వెంటనే ప్రభుత్వం రద్దుపరచాలి.

ఈతీర్మానాన్ని ప్రతిపాదించినవారు నిజాంపురం సర్పంచ్ శ్రీ పి. నాగిరెడ్డి బలపరచినవారు శ్రీ పైరి బాలి రెడ్డి కొండపాక.

ప్రకాశ్‌నగర్‌లో డ్రైనేజీ దుస్థితి

అయ్యా!

ఆంధ్రప్రదేశ్ నిజాంబాదు అంట నగరాలలో 94 మున్సిపల్ నియోజక వర్గాలున్నవి. అందులో ఆగాపురా నియోజక వర్గ మొకటి. కిలంగా ఆగాపురా నియోజకవర్గం మిలిగిన నియోజక వర్గాల కంటే వెనుకబడినదనటలో సందేహమేమీలేదు ఈ నియోజక వర్గములో వాలుగయిదు కాలనీలుకలవు. అందులో "ఆగాపురా ధోబీగల్లీ" ఒకటి. ఇచ్చటనే ఇస్త్రీదారులయిన ఒక డెయిరీ వసతిగలదు దానిని ఏర్పరించి దాదాపు 10సంవత్సరాల కాలమౌతున్నది. దాని దానిని ఇంతవరకు మున్సిపల్ అధికారులు పరిశీలించి చూడలేదు. మున్సిపల్ అధికారులశ్రద్ధవలనే ప్రస్తుతం కూడా చాలాహీనపరిస్థితిలో తయారయినది. కొద్దిరోజులలోవర్షాలు బాగా కురియలోతున్నవి. అప్పుడు కూడా అలాగేయున్న స్థానిక నివాసులకు వారా రోగాలు ఉద్భవించే అవకాశాలున్నవి. మరియు డెయినేజీకు వెళ్ళే మార్గంలో పాహాబాద్ రాళ్ళు పరచబడినవి. ఇచ్చటివారి మెత్తని పట్టితో యుండుటచేత వారి అంకయు ఎత్తుకల్లుగా తయారయినది. కాబట్టి ఈ వారిగురుడా ఎవరయినా సైకిలు కొంచెం వేగంగా నడిపిన చాలు వారు చక్కగా నర్రాగాలో లేక పరకాలికో వెళ్లవల్సిందే కాని మరో మార్గమేమీ లేదు. కనుక కార్యకర్తగల మున్సిపల్ అధికారులు పరిశీలించి తగినన్ని వసతులు ఏర్పాటు చేయగలరని కోరుచున్నాము

ఇట్లు

మెట్టు ప్రేంకుమార్

గుగవుత

హైదరాబాద్

తుంగభద్ర ఎగువ కాల్వలోకి నీరు మళ్ళింపు

హైదరాబాదు, జులై 31

నీటిని పొదుపుగా, ఉపయోగకరంగా వినియోగించుకోవాలని తుంగభద్ర హైలెవెల్ కాల్వలోకి నీరు విడుదల చేస్తున్న సందర్భంలో రైతులను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

తుంగభద్ర హైలెవెల్ కెనాల్ నిర్మాణం ప్రథమభాగం పూర్తియై తుంగభద్ర నీరు కాలువలోకి జులై 27 ఉదయం విడుదలచేసిన సందర్భంలో ముఖ్యమంత్రి శుభ సందేశం పంపారు.

"ఈ కాలువల్లో ఆంధ్ర ప్రాంతంలో 1,19,000 ఎకరాలు సాగులోనికి వస్తాయి. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రాయలసీమ జిల్లా ప్రజలకు ఇది వర ప్రసాదంలాంటిది".

రాష్ట్రసాంఘిక సంక్షేమ సలహా సంఘము ఆంధ్రప్రదేశ్

8-6-474 హిమాయత్‌నగరు హైదరాబాద్

స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు ధన సహాయము

ఈ క్రింద పేర్కొనబడిన సంక్షేమ కార్యక్రమములు నిర్వహించు స్వచ్ఛంద సంస్థలు ధనసహాయమునకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును (1) స్త్రీలు (2) పిల్లలు (3) బీదలు (4) శారీరకంగా కుంటి తదితర శరీరాకృతులు గల వారు (5) ముసలివారు (6) అశక్తులు (7) అనాథులు (8) విద్యార్థులు కాని యువకులకు సంక్షేమ కార్యక్రమములు (9) అనాథాశ్రమములకు సలహాలు.

I దరఖాస్తులు చేయు సంస్థ ఈ క్రింది నిబంధనల కనుగుణముగా నుండవలెను.

(1) రిజిస్టరు అయి వుండవలెను లేదే) ఏదైనా రిజిస్టరుసంస్థ యొక్క శాఖ వుండవలెను.

(2) నిబంధనావళి. దాని ప్రకారము ఏర్పరుపబడిన కార్యనిర్వాహక వర్గము కలిగి యుండవలెను

(3) గాంటుకై దరఖాస్తు పెట్టునాటికి కనీసము 3 సంవత్సరములు సాంఘిక సంక్షేమ కార్యక్రమములు నడిపుచూ యుండి యుండవలెను,

(4) స్త్రీ శిశుసంక్షేమ సంస్థల కార్యనిర్వాహకవర్గములో తగినంతమంది స్త్రీలు సభ్యులుగా నుండవలెను.

(5) అన్నికులములు, వర్గములు, మతములవారికి సంస్థయందు ప్రవేశముండవలెను.

(6) ప్రతి సంక్షేమ కార్యక్రమ నిర్వహణకు తగినంత శిక్షణ పొందిన ఉద్యోగి వుండవలెను

(7) సంస్థ పేరిట ఏదో బ్యాంకులో గాని, తపాలా బ్యాంకులో గాని అకౌంటు వుండవలెను అకౌంటు యిద్దరు కార్యకర్తలచేత వ్యవహరించబడవలెను.

8) సంస్థ ఆదాయవ్యయములు కార్యక్రమములు వివరముగా తెలుపుతూ లెక్కల పుస్తకములు, రిజిస్టరులు సవరముగా వ్రాయుచుండవలెను.

( ) అర్థికముగా తగిన స్థోమతకలిగి యుండవలెను. గాంటు కోరిన కార్యక్రమములను పూర్తిచేయుటకు తగిన మొత్తమును సేకరించగలిగి యుండవలెను.

(10) సహకారవిధానముపై తప్ప ఒక వ్యక్తి లేక కొద్దిమంది లాభము కొరకై సంస్థను నడుపరాదు

(11) గాంటుకోరిన కార్యక్రమమును ప్రారంభించుటకు తగిన వసతులు ద్రవ్యసంపత్తి ఉద్యోగులు అనుభవము కలిగియుండవలెను.

II. గాంటు ఈ క్రింది అంశములకై యివ్వబడును

(1) ప్రస్తుత కార్యక్రమముల విస్తరణ కొరకు

(2) ప్రస్తుత కార్యక్రమముల అభివృద్ధికి

(3) లోగడ గాంటుపొందిన కార్యక్రమముల పటిష్ఠత కొరకు

4) కొత్త సేవ కార్యక్రమముల నిర్వహణకు

కనీసము 5 సం. వయస్సుగల సంస్థలకు మాత్రమే 1. 4 అంశములకింద ధనసహాయము పొందు అర్హతగలదు.

III. గాంటు మొత్తములు, నిబంధనలు

8 సంవత్సరములకు మించిన వయస్సుగల సంస్థలు ఒక సంవత్సరమునకు గాంట్లకై (ఏప్రిల్ 1967 నుండి మార్చి 1968 వరకు) దరఖాస్తు చేయవచ్చును. సంస్థ ఏ కార్యక్రమముకొరకై దరఖాస్తుచేయునో ఆ కార్యక్రమము కూడా దరఖాస్తుచేయు కాలమునాటికి 3 సంవత్సరములుగా నిర్వహించబడుతూ వుండవలెను. అయిదు లేక అంతకన్న ఎక్కువ వయస్సుగల సంస్థలు నాలుగు సంవత్సరములకు (ఏప్రిల్ 1967 నుండి మార్చి 1971 వరకు) ధనసహాయము పొందవచ్చును.

గాంటు మొత్తములు, గాంటు నిబంధనలు అయా సంస్థల వయస్సు, దరఖాస్తుచేయు కార్యక్రమము ఇదివరలో లోర్డుసుండి పొందిన గాంటు వీ పై ఆధారపడి యుండును.

ఈ అంశములన్నియు వివరముగా తెలియచేయు పుస్తకము ఇంగ్లీషులో మా కార్యాలయములో లభించును. కోరిన వారికి పంపబడును

IV. దరఖాస్తుచేయు విధానము

దరఖాస్తులు నిర్ణీత ఫారముపైన పంపవలయును, ఇవి మా కార్యాలయమునకు ప్రధాన తెప్పించుకొనవచ్చును.

దరఖాస్తు ఫారములోని ప్రతి అంశము పూర్తిగా సరిగా పూర్తిచేయవలెను. అందు సూచించబడిన కాగితములన్నియు దరఖాస్తుతో జతపరచవలెను. దానిలో ఏ ఒక్కటి సరిగా లేకున్నను దరఖాస్తు పరిశీలించబడదు.

దరఖాస్తు జతపరుపవలసిన కాగితములన్నియు రెండేసి కాపీలు ఆగస్టు 31, 1966వ తేదీనాటికి మా కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను.

(సం) వి. శ్యామలాదేవి

అధ్యక్షురాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య పరిశ్రమల శాఖ (ఉద్యోగ పథకములు)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్

దిగువ నుదాహరించిన పనులకు హైదరాబాద్, నిజాంపాబాద్ అంట నగరముల నివాసులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కేంద్రానికి పథకం

పథకపు సంఖ్య		వేతనపు స్కేలు మరియు మామూలు అలవెన్సులు
I. వైర్‌మెన్ విభాగం:		
ఇన్‌స్ట్రక్టర్	2	125 - 200
అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్	2	80 - 150
II. ప్లంబింగ్ శాఖ:		
ఇన్‌స్ట్రక్టర్	2	125 - 200
అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్	2	80 - 150

దరఖాస్తుదారులు దిగువ యోగ్యతలు కలిగివుండాలి.

ఇన్‌స్ట్రక్టర్స్:

సాధారణ విద్యాయోగ్యతలు:

కనీసం: కొత్త 9 తరగతి ప్యాసు.

సాంకేతిక విద్యాయోగ్యతలు:

రెండు సంవత్సరాల అనుభవంతో పైన పేర్కొన్నట్టి వృత్తిలో అలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు లేదా సమానమైన అనుభవంగల వారికి ప్రాధాన్యం.

